RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఎప్రియల్ : 04 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 78



## మిమిక్రీ ఆర్టిస్ట్ భవిరి రవి కి కళారత్న పురస్కారం

2లో

# తూతూ మంత్రంగా సామాజిక తనిఖీలు

**- కొలతల లో వ్యత్యాసాలు వస్తే చర్యలు తప్పవు**

**- పిడి జోసఫ్**




అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 3): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం క్రింద జరిగిన పనులను గురించి మార్కాపురం మండల పరిషత్ కార్యాలయంలో గురువారం జిల్లా డ్వామా పీడీ జోసెఫ్ ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృందం బహిరంగంగా నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీల లో కొన్ని వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పనులు జరిగిన ప్రదేశాన్ని ఎప్పటికప్పుడు తనిఖీ చేయాల్సిన అధికారులు తనిఖీ చేయకపోవడంతో వర్షాలు పడి చెరువులలో చేసిన పనులు వ్యత్యాసాలు వచ్చాయని చేసిన గుంతలు పొడవు వెడల్పు సరిగ్గా లేవని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు సరిగ్గా మస్టర్లు వేయక వేసిన మస్టర్లలో కొట్టి వేతలు ఎక్కువగా ఉండడంతో ఆయన 2లో

## వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి చర్యలు తీసుకోండి



- 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ కి బిజెపి రాష్ట్ర నాయకులు రామ చంద్రారెడ్డి వినతి

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

ప్రకాశం జిల్లా మార్కాపురం డివిజన్ పరిధిలో ఉన్న పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టును పూర్తికి చర్యలు తీసుకోవాలని 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్ కి,బిజెపి రాష్ట్ర నాయకులు రామ చంద్రారెడ్డి విన్నవించారు.గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా వెలిగొండ ప్రాజెక్టును పూర్తిచేయకుండా జాతికి అంకితం చేసి ప్రజలను, రైతులను అవమానించారనీ,ఈ కారణంగా వారు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించి, తక్షణమే పెండింగ్ పనులు, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ విడుదల చేసి కరువు ప్రాంతాలు అయినటువంటి.. మార్కాపురం,కనిగిరి, దర్శి, గిద్దలూరు, యర్రగొండ పాలెం,కడప నెల్లూరు ఉమ్మడి జిల్లాలోని 32 మండలాల్లోని ఆయా ప్రాంతాల రైతాంగాన్ని, ప్రజల్ని ఆదుకోవాల ని డా ఏలూరి కోరారు. ఈ విషయాన్ని తమరు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి, జల వనరు ల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి, అలాగే అవసరమైతే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళతారని భావిస్తున్నామనీ, అంతేకాకుండా తమరు ఈ ప్రాంత వాసి గతంలో మీరు ఈ ప్రాజెక్టు కోసం పలు విధాలుగా పోరాటాలు చేసి ఉన్నారనీ వెలిగొండ ప్రాజెక్టు యొక్క స్వరూప స్వభావం మీకు తెలుసునని ఆయన అన్నారు. అంతేకాక ఈ ఏడాది మార్చి 8వ తేదీ మహిళా దినోత్సవం సందర్భంగా మార్కాపురానికి విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నదుల అనుసంధానం గురించి ప్రస్తావిస్తూ ఏటా సముద్రంలోకి వృథాగా పోతున్న వరద జలాలను ఒడిసిపట్టి గోదావరి - బనకచర్ల ప్రాజెక్టు ద్వారా వెలిగొండ ప్రాజెక్టుకు కేటాయించిన 45 టీఎంసీల నీటిని కొరత లేకుండా అందిస్తామని చెప్పడం సంతోషించదగ్గ విషయం అని, ఈ విషయాన్ని కూడా 2లో

## ఉద్యోగులు..పెన్షనర్ల హామీలపై పోరాడండి



- తాతిరెడ్డి రంగారెడ్డికి మాజీ ఎమ్మెల్యే జంకె సూచన
- జంకెను ఘనంగా సన్మానించిన తర్లుపాడు మండల వైసిపి నాయకులు

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 3): ఎన్నికలకు ముందు ఉద్యోగులకు, పెన్షనర్లకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలపై పోరాడి వాటిని సాధించేందుకు కృషి చేయాలని తాతిరెడ్డి రంగా రెడ్డి కి మాజీ ఎమ్మెల్యే జంకె వెంకట రెడ్డి సూచించారు. మార్కాపురం నియోజకవర్గ ఉద్యోగు లు, పెన్షనర్ల విభాగం నూతన అధ్యక్షులుగా నియమితులైన తర్లుపాడు మండలం మీర్జాపేట కు చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాతిరెడ్డి రంగారెడ్డి తనకు పదవి వచ్చేందుకు కృషిచేసిన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డిని, తర్లుపాడు మండల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి గురువారం ఘనంగా సన్మానించారు.తనకు లభించిన పదవిని బాధ్యతగా స్వీకరించి ఎంప్లాయిస్, పెన్షనర్ల తరపున పోరాటం చేసి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తిరిగి అధికారంలోకి వచ్చేందుకు తనవంతు బాధ్యతగా కృషిచేస్తానని వివరించారు. 2లో

## మిమిక్రీ ఆర్టిస్ట్ భవిరి రవి కి కళారత్న పురస్కారం

మొదటి పేజి తరువాయి

(అగ్ని ప్రతినిధి, విజయవాడ)

మిమిక్రీ కళా రంగంలో 49 సంవత్సరాల సుదీర్ఘ కాలం సేవలు అందించిన మన ధ్వన్యనుకరణ చక్రవర్తి భవిరి రవి కి రాష్ట్ర ప్రభుత్వం ఉగాది పండుగ సందర్భంగా ఇచ్చే అత్యుత్తమ పురస్కారం కళారత్న అవార్డు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా అందజేసి కళారత్న భవిరి రవి కి అభినందనలు తెలిపారు. ఇంతటి గొప్ప కళాకారుడు భవిరి రవి తో కలిసి ఉద్యోగం చేసిన,చేస్తున్న తామందరం అదృష్టవంతులమని ఒక దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయ ఉద్యోగిగా ఇది మాకెంతో గర్వకారణం అని భవిరి కి దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయం ఉద్యోగులు అభినందనలు తెలిపారు. ఇవే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కూడా మరెన్నో అవార్డులు అందుకోవాలనిభగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు.

## తూతూ మంత్రంగా సామాజిక తనిఖీలు

మొదటి పేజి తరువాయి

ఆ రికార్డులను చూసి అవాక్కయ్యారు. మండలంలో పలు గ్రామాల్లో చేసిన పనులు పూర్తి స్థాయిగా ఫోటోలు అప్డేట్ లేకపోవడంతో ఆయన సంబంధిత అధికారులను మందలించారు. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలని అధికారులను హెచ్చరించారు. పనులు చేసిన ఏరియాల్లో జియో ట్యాగింగ్, పని పూర్తయిన తర్వాత ఫోటోలు అప్డేట్ చేయాల్సి ఉండగా అవి చేయకపోవడంతో సామాజిక తనిఖీల లో కొన్ని ఇబ్బందులు తలెత్తాయి ! రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేదలకు కడుపు నింపుకోవడం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తే గ్రామాల్లో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లకు బంగారు గనిలా మారింది ? క్షేత్రస్థాయిలో సిబ్బంది తనిఖీ చేయకపోవడంతో ఉపాధి హామీ పథకం నిర్వీర్యం అయిపోతుంది. మార్కాపురం మండల పరిషత్ కార్యాలయంలో 16 వ విడత సోషల్ ఆడిట్ బహిరంగంగా నిర్వహించడం జరిగింది మండలంలోని 12 గ్రామాలలో సోషల్ఆడిట్ పూర్తవగా, 12 పంచాయితీల లో సోషల్ ఆడిట్ లో చెరువులలో పూడిక చెక్ డ్యామ్ లో పూడిక పనులు ఎక్కువగా జరిగాయి. ఈ పనులలో కొన్ని గ్రామ పంచాయతీలలో కొలతలలో వ్యత్యాసాలు ఉన్నాయి. దీనికి స్థానికంగా ఉన్నటువంటి సిబ్బంది రెండు సంవత్సరాలు గడవడంతో అలాగే వర్షాలు అధికంగా కురవడం తో పూడిక ఏర్పడి నీరు గుంతలలో నిలువ ఉండడం వలన కొద్దిపాటి వ్యత్యాసాలు వచ్చాయని పిడి తెలిపారు. ప్రధానంగా ఇక్కడ మార్కాపురం మండలంలో మిగతా వర్కులు బాగా జరిగాయి.హార్టికల్చర్ సంబంధించి కొన్ని చోట్ల ప్రస్తుతం పొలాల్లో మొక్కలు లేవు దానికి హార్టికల్చర్ సంబంధించి బోర్లు ఎండిపోవడం చీడ ,పీడ ,వలన పంట దెబ్బ తినడం వలన వాటిని పీకేసి వేరే పంట వేసుకన్నామని రైతులు తెలిపా. దీనికి హార్టికల్చర్ అధికారి నిర్దిష్ట నివేదిక ఇస్తే కానీ దీనిపైన చర్య తీసుకుంటామని మస్టర్స్ లో కొట్టివేతలు ఎక్కువగా ఉన్నాయని వారానికి మూడు రోజులు పేమెంట్ ఇవ్వాల్సి ఉంటే ఆరు రోజులకు పేమెంట్ చేసి ఉన్నారని దీనిపైన ఫీల్డ్ అసిస్టెంట్ ల పైన రికవరీ చేయడం జరుగుతుందని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడడంతో ఫీల్డ్ అసిస్టెంట్ ల మార్పులు జరిగాయి. గత ప్రభుత్వంలో పనిచేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు ప్రస్తుతం రికార్డ్ ఇవ్వకపోవడంతో కొత్తగా వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లు ఇబ్బంది పడుతున్నారు. వీటన్నిటిపై చర్యలు ఉంటాయా లేదా వేచి చూడాల్సిందే. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎంపీడీవో బి శ్రీనివాస్, ఏపీవో జీవరత్నం, ఈసీ సుభద్ర,ఎస్ ఆర్ పి మూర్తి, డి వివో వందర్ మాన్, హార్టికల్చర్ ఆఫీసర్ రమేష్, పలువురు టి ఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి చర్యలు తీసుకోండి

మొదటి పేజి తరువాయి

వారి దృష్టికి తీసుకువెళ్లవలసిందిగా కోరినట్లు తెలిపారు.కరవు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వెలుగులు నింపే ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి మీ సహాయ సహకారాలు అందించాలని.. ఉన్నతాధికారులు కూడా సత్వర చర్యలు తీసుకునే విధంగా మీరు కృషిచేయవలసిందిగా కోరినట్లు రామచంద్రరెడ్డి తెలిపారు

## ఉద్యోగులు..పెన్షనర్ల హామీలపై పోరాడండి

మొదటి పేజి తరువాయి

ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామసుబ్బారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మురారి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ లు గాయం శ్రీనివాస్ రెడ్డి, చెంచిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు గురవయ్య, మీర్జపేట సర్పంచ్ కాశయ్య, గొల్లపల్లి సర్పంచ్ రామిరెడ్డి, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వెలుగొండ రెడ్డి, దేవి రెడ్డి భాస్కర్ రెడ్డి, కలుజువ్వల పాడు సర్పంచి శిఖామని, పార్టీ నాయకులు కొండారెడ్డి, రాగసముద్రం సర్పంచ్ రమణారెడ్డి, తర్లుపాడు సర్పంచ్ ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీయడంలో భాష్యం ముందుంటుంది




అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 3): విద్యార్థులలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడంలో భాష్యం విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందు ఉంటాయని మార్కాపురం భాష్యం పాఠశాల ప్రిన్సిపాల్ కెవి నాగరాజు తెలిపారు. ప్రకాశం జోన్ జెడ్ ఈ ఓ శ్రీకృష్ణ గణేష్ ఆదేశాల మేరకు పట్టణంలోని భాష్యం పాఠశాలలో గురువారం ఉదయం అచీవ్మెంట్ ఫెస్ట్ వేడుకలు ప్రిన్సిపాల్ నాగరాజు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 2024 25 విద్యా సంవత్సరంలో విద్యార్థినీ విద్యార్థులు ఆయా విభాగాలలో సాధించిన బహుమతులను ప్రదర్శించారు. విద్యార్థులు తాము పొందిన బహుమతులను పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్టాల్స్ లో ప్రదర్శిస్తూ తమ సంతోషాన్ని ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులతో పంచుకున్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపాల్ పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ లిటిల్ చాంప్స ఇన్చార్జ్ హేమసుధ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



– జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి

అగ్ని న్యూస్,పొదిలి (ఏప్రిల్ 3): బెల్లంకొండ నగర్ లో గల భారతీయ జనతా పార్టీ కార్యాలయం లో గురువారం నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. బిజెపి జిల్లా అధికార ప్రతినిధి బెల్లంకొండ విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు ఏప్రిల్ 6 వ తేదీన బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరగాలని నాయకులకి కార్యకర్తలకి వివరించారు. తదుపరి పార్టీ బలోపేతం కోసం కొన్ని ముఖ్య విలువైన సూచనలను వివరించారు. అలాగే కార్యకర్తల నుంచి నాయకుల నుంచి అవసరమైన సమాచారాలను సమస్యలను తెలుసుకున్నారు. తదుపరి బిజెపి పార్టీ సిద్ధాంతాలు భావాలు నచ్చి తమ ఇష్టం తోటి పార్టీలో చేరిన నూతన యువకుడు షేక్ మహమ్మద్ నీ సంతోషించి కండువా వేసి సాధారణంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దోర్నాల రమణారెడ్డి, టౌన్ అధ్యక్షుడు యుద్ధం మహేష్, సూరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పువ్వాడ నారాయణ, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, మాకినేని ప్రతాప సింహాపువ్వాడ నారాయణ, వెంకట్, ప్రధాన కార్యదర్శి ఖదర్ భాష, షేక్ రఫీ, బాషా,అంజి తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న పోలేపల్లి జనార్ధన్



అగ్ని న్యూస్,తర్లుపాడు (ఏప్రిల్ 3): మండల తర్లుపాడు హిందూ స్మశాన అభివృద్ధి కి తర్లుపాడు మండల ప్రజల అవసరార్థం చనిపోయిన వ్యక్తులను భద్రపరిచే ఏసీ ఫ్రిజర్ బాక్స్ ని తర్లుపాడు గ్రామ వాసి , వాసవి సత్ర సముదాయాల జాయింట్ సెక్రెటరీ పోలేపల్లి జనార్దన్ రావు వారి తల్లితండ్రులు కీ. శే పోలేపల్లి వెంకట రామయ్య వీరి ధర్మపత్ని బాలమ్మ జ్ఞాపకార్థం ఏర్పాటు చేశారు.ఆధునిక సౌకర్యాలు కల్గిన ఒక లక్ష రూపాయల విలువైన ఏసీ ఫ్రీజర్ బాక్స్ ని హిందూ మహాప్రస్థానం అభివృద్ధి కర్త ,ఉపాధ్యాయుడు కశ్శెట్టి జగన్ కి అందించారు. సేవాదాతృత్వం చాటుకున్న పోలేపల్లి జనార్ధన్ కు పలువురు అభినందనలు తెలిపారు. ఈ ఉచిత ఫ్రిజర్ సౌకర్యాన్ని ప్రతి ఒక్క హిందువులు వినియోగించు కోవాలని పిలుపు నిచ్చారు. ఏసీ ఫ్రీజర్ బాక్స్ కావాల్సిన వారుకశ్శెట్టి జగన్ ను 9885021929 సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జవ్వాజి విజయభాస్కర్ రావు , నేరెళ్ల సాంబశివరావు , దొగిపర్తి మల్లికార్జున రావు, చినమనగొండ శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## నిద్రిస్తున్న మహిళ మెడలో బంగారు గొలుసు చోరీ



అగ్నిన్యూస్,కొమరోలు(ఏప్రిల్3):మండలంలోని బాలిరెడ్డి పల్లె గ్రామంలో నిద్రిస్తున్న ఓ మహిళ మెడలో నుండి బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు.మహిళ ఉలిక్కిపడిన లేచి కేకలు వేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. స్థానికులు డయల్ 100 కు కాల్ చేసి చోరీ జరిగిన విషయాన్ని తెలియపరిచారు.ఆరు బయట నిద్రించే సమయంలో ఎవరూ బంగారు ఆభరణాలు వేసుకొని పడుకోవద్దని ఇప్పటికే పలుమార్లు పోలీస్ అధికారులు హెచ్చరించారు. అయినా ప్రజలు జాగ్రత్తపడక పోవడం శోచనీయం.

## వంద లీటర్ల బెల్లం ఊట ధ్వంసం



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్3): గురువారం నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి వారి ఆదేశాల మేరకు గిద్దలూరు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ ఇన్స్పెక్టర్ వారి సిబ్బందితో కలిసి ఎక్సైజ్ నేరం ల కొరకు గాలింపు నిర్వహిస్తుండగా బురుజు పల్లి గ్రామం పరిధిలో ఒక నాటు సారా బట్టిని గుర్తించి 100 లీటర్ల బెల్లపు ఊటను, బట్టి సామాగ్రిని ధ్వంసం చేసి ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. ఈ సందర్భంగా నాటు సారా తయారు చేయడం రవాణా చేయడం అమ్మడం కలిగి ఉండడం ఆంధ్రప్రదేశ్ గృహ విషయం చట్టం ప్రకారం నేరం కావున ప్రజలు ఇలాంటి నేరాలకు పాల్పడే వారి సమాచారాన్ని ఫోన్ నెంబర్ 9450902507 కు సమాచారాన్ని తెలపాల్సిందిగా అధికారులు కోరారు.ఈ దాడుల్లో గిద్దలూరు ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎం. జయరావు, హెడ్ కానిస్టేబుల్ యూసఫ్ షరీఫ్ కానిస్టేబుల్ శ్రీపతి, రహంతుల్లా, అసదుల్లా పాల్గొన్నారు.

## ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభం




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (ఏప్రిల్ 3): విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్ ప్రారంభ కార్యక్రమం జరిగింది. స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని యర్రగొండపాలెం ఎంపీడీఓ బి.శ్రీనివాసులు సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల లో విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్ ని యం ఈ ఓ పి. ఆంజనేయులు, డిప్యూటీ తహసిల్దార్ ఎన్. మల్లికార్జున నాయుడు అందరు కలిసి ప్రారంభించారు. ఈ సందర్బంగా మండల అధికారులు మాట్లాడుతూ ఈ ఉచిత కోచింగ్ ని అందిపుచ్చుకొని విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలి అని ఆకాంక్షిస్తూ విద్యార్థులు ఉపోయోగించుకోవాలని స్వచ్ఛంద సంస్థలు నూతన సమాజానికి వారధులని ఆయన తెలియచేసారు.ఈ కార్యక్రమం లో పభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, సోషల్ వర్కర్ పూర్ణకంటి తిరుమలయ్య, వికలాంగులహక్కుల పోరాట సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు డాక్టర్ గుమ్మా రాజయ్య,ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయ్ కుమార్,ట్రస్ట్ మెంబెర్ సంద్రపాటి నిరీక్షణ, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి

కేవలం 499/- మాత్రమే only soft copy


## పిఎం శ్రీ పనులను పరిశీలించిన ఎంఈవో -2







అగ్నిన్యూస్,కంభం(ఏప్రిల్3): స్థానిక బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా పథకంలో భాగంగా మంజూరైన కెమిస్ట్రీ ల్యాబ్, ప్లే గ్రౌండ్, స్కాట్స్ , గైడ్స్,ర్యాంప్ విత్ రెయిలింగ్ పనులను ఈరోజు గురువారం ఎంఈఓ-2 శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంఈఓ-2 మాట్లాడుతూ పిఎం శ్రీ నిధులు మౌలికవసతుల ఏర్పాటుకు, పాఠశాల సమగ్ర అభివృద్ధికి ఉపయుక్తంగా ఉంటాయని, పనులను పారదర్శకంగా, వేగవంతంగా చేపడుతున్నందుకు ప్రిన్సిపాల్ చాముండేశ్వరిని అభినందించారు.



## నేడు విద్యుత్ కు అంతరాయం

అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్3): శుక్రవారం ఉదయం గం. 7:00 ల నుండి ఉదయ. గం. 11:30 ల వరకు గిద్దలూరు సబ్ డివిజన్ పరిధిలోని సంజీవరాయుని పేట 33 కె వి మరమ్మతుల కారణంగా సంజీవరాయుని పేట, ఉయ్యాలవాడ సబ్ స్టేషన్ పరిధిలోని ఉయ్యాలవాడ, అదిమూర్తిపల్లె, సూరేపల్లి, లింగాపురం, గడికోట, దేవనగరం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుననీ గిద్దలూరు డి ఈ ఈ శేషగిరి రావు తెలిపారు.ఈ అసౌకర్యానికి చింతిస్తున్నామని, ఆయా గ్రామాల ప్రజలు గమనించి సహకరించగలరని కోరారు.

## సాహితీ కృషివలుడు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్3): శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు సాహితీ కృషి వలుడు డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ కు శ్రీ విశ్వావసు ఉగాది పర్వదిన సందర్భంగా ప్రతిష్టాత్మక కోటి సూర్యమ్మ స్మారక సాహితీ జీవిత సాఫల్య పురస్కారం ను శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సంస్థ ప్రధానం చేసిన సందర్భంగా గురువారం ఉదయం శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు అభినందన సభ నిర్వహించి డాక్టర్ మధుసూదన్ ను ఘనంగా సత్కరించారు. కళాశాల ఉప ప్రధానాచార్యులు పి శ్రీధర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత వయోజన విద్య ఉపసంచాలకులు డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి విచ్చేసి డాక్టర్ మధుసూదన్ తో వారికి ముడిపడి ఉన్న సాహితీ సంబంధాన్ని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులతో పంచుకున్నారు. డాక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన్ సాహిత్య రంగానికి ఎనలేని కృషి సలిపారని,శ్రీ సాధన డిగ్రీ కళాశాల వేదికగా నెల నెల వెన్నెల అనే పేరుతో గొప్ప సాహితీ యజ్ఞానికి శ్రీకారం చుట్టి ఎంతోమంది సాహిత్య కళాకారులను ఒకత్రాటి పై నడిపే ప్రయత్నం విశేషంగా చేశారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పురస్కార గ్రహీత డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ తన చిన్న వయసు నుండి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ సాహిత్య రంగంపై మక్కువను పెంచుకోవడం జరిగిందని, గుడ్లూరు లో గ్రంథాలయ నిర్వహణ అధికారిగా తన తండ్రి జీవితం కూడా సాహిత్య రంగా ప్రవేశానికి దిక్సూచి అయిందని తెలిపారు. కళాశాల ఉప ప్రధానాచార్యులు పి శ్రీధర్ కుమార్ తో పాటు అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థులు డాక్టర్ మధుసూదన్ తో వారికి ఉన్న సాహితీ అనుభవాలను పంచుకున్నారు.



## రేషన్ బియ్యం పట్టివేత

అగ్ని న్యూస్, కంభం (ఏప్రిల్ 3):
బేస్తవారిపేట జంక్షన్ లో అక్రమంగా తరలిపోతున్న రేషన్ బియ్యం లారీని మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ గురువారం అదుపులోకి తీసుకున్నారు. గతంలో కూడా లారీని వెంటాడి పట్టుకుని కేసు నమోదు చేశారు. అయినా బియ్యం మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయలేక పోతున్నారు.పశ్చిమ ప్రకాశం లో బియ్యం మాఫియా చాపకింద నీరులా వ్యాపించి, ఐఎఎస్ అధికారులకు కూడా చుక్కలు చూపిస్తున్న వైనం చూస్తున్నాం. కాగా ఈ బియ్యం మాఫియా కి అధికార పార్టీ నాయకులు అండగా నిలిచారు అని సమాచారం. అంతే కాదు కొంతమంది పోలీసులు ఈ మాఫియా ని వెనకుండి నడిపిస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# జాతీయ ఆరోగ్య పథకాల పై సమీక్షించిన అధికారులు

అగ్ని న్యూస్,ఒంగోలు(ఏప్రిల్ 3):



జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ చే అందరు ప్రోగ్రాం అధికారులకు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రములో అమలు అవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశములో స్కూల్ పిల్లల ఆరోగ్య పరీక్షలు వేసవి కాలములో వచ్చు వ్యాదుల నుండి కాపాడు కోవడం ,సికిల్ సెల్ అనీమియా, ఈ సమావేశంలో ఆబ ఐ.డి జనరేషన్ పి.యమ్.జె.ఏ.వై. 3.0 యాన్.సి.డి. స్క్రీనింగ్ మరియు వడగాల్పు లపై తీసుకొనవలసిన ముందు జాగ్రత్తల చర్యలు గురించి సమీక్ష నిర్వహించినారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజన నూరు శాతం ఆబ ఐడి సాధించుట సిబ్బంది అందరు ముఖ్య ఛాయా చిత్రము ద్వారా హాజరు ను అమలు చేయుట ఎన్ సి డి 3.0 కార్యక్రమము ద్వారా 18 సంవత్సరములు నిండిన వారందరికీ కాన్సర్ పరీక్షలు చేయుట ఏ ఎన్ ఎం మరియు సి హెచ్ ఓ ల ద్వారా గృహ సందర్శనములు చేయుట ప్రస్తుతము నిర్మాణములో ఉన్న ఆరోగ్య శాఖ భవనముల పై సమీక్షించుట మొదలగు అంశములపై సమీక్షించడం జరిగినది .ప్రతి ఆరోగ్య కార్యకర్త గర్భిణీ స్త్రీలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించి రిజిస్టర్ చేసిన వారికీ సకాలములో అందవలసిన సేవలను అందించవచ్చని తెలిపినారు ప్రతి ఆరోగ్య కార్యకర్తకు మరియు సి.హెచ్.ఓ, రక్తహీనతవు బాధపడుచున్న వారికి సరియిన చికిత్సను వెంటనే అందించునట్లు అయితే మాతృ మరణములను నివారించవచ్చునని, అదేవిధముగా 5 సంవత్సరంలోపు పిల్లల బరువు తక్కువ వున్నవారిని గుర్తించి న్యూట్రీషిన్ రీహాబిలిటేషన్ సెంటర్ నాకు రెఫర్ చేసిన శిశు మరణములను నివారించవచ్చు అని తెలిపినారు. పుట్టిన ప్రతి బిడ్డకు నిర్దేశించిన అన్ని టీకాలను సకాలములో వేసి వారి వివరములను యు.వి.ఇన్.యాప్ మరియు ఆర్.సి.హెచ్. పోర్టల్ నందు అప్లోడ్ చేయవలసినదిగా ఆదేశించినారు. అన్ని ప్రభుత్వ పాఠశాల మరియు కళాశాలలో చదువు పిల్లలకు రాష్ట్ర బాల సురక్ష కార్యక్రమము ద్వారా పరీక్షలు నిరవహించవలెనని ఆదేశించారు. అదేవిధముగా 2025 వ సంవత్సరం తేదీ ఏప్రిల్ నెల 1వ ముఖ్య ఛాయా చిత్రము ద్వారా హాజరు ను అమలు చేయబడును అని తెలిపినారు. రానున్న వేసవికాలంలో వడదెబ్బ నివారించుటకు ప్రజలకు నివారణ పై అవగాహనా కల్పించవలెనని ఓ.ఆర్.ఎస్. ద్రవము ప్రజలు తాయారు చేసుకోను విధానమును ప్రజలకు తెలియ పరచవలెననని ప్రతి పట్టణ మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ నందు అవసరమైన ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ లను సిద్ధంగా ఉంచవలెనని తెలిపినారు నూరుశాతం ఆబ ఐడి పూర్తి చేయవలలెనని తెలిపినారు గిరిజన ప్రాంతములలో సికిల్ సెల్ వ్యాధితో బాధపడుచున్న వారికీ సకాలములో చికిత్సను అంద చేయవలెనని ఆదేశించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ టి. వెంకటేశ్వర్లుజిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖధికారి.డాక్టర్ పి. పద్మజ ఇమ్మునే జేషన్ అధికారి . డాక్టర్ సౌజన్య డి.పి.యమ్.ఓ.డాక్టర్ వాణిశ్రీ . డాక్టర్ శ్రీవాణి . డాక్టర్ శ్రవణ్ . డాక్టర్ హేమంత్ . చల్ల ప్రభాకర్ రెడ్డి డేటా మేనేజర్ ,మొదలగు అధికారులు పాల్గొన్నారు.



## హెచ్ ఎం పాడు పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్పీ దామోదర్




అగ్ని న్యూస్,కనిగిరి(ఏప్రిల్ 3): నూతనంగా నిర్మిస్తున హనుమంతునిపాడు పోలీస్ స్టేషన్ ను ఎస్పీ దామోదర్ గురువారం సందర్శించి, ఇప్పటివరకు పూర్తి అయినా పనులను పరిశీలించి మిగిలిన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ నిర్మాణానికి సంబంధించిన ప్లానింగ్ ను పరిశీలించి, పోలీస్ స్టేషన్ యొక్క నమూనాలో అవసరం మేరకు చేయవలసిన మార్పులను గురించి ఎస్పీ తెలియజేశారు. జిల్లా ఎస్పీ వెంట డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కనిగిరి సీఐ ఖాజావలి, హెచ్ ఎంపాడు పాడు ఎస్సై మాధవరావు, సిబ్బంది ఉన్నారు.

## సైబర్ నేరాలు..డ్రగ్స్.. చట్టాల పట్ల అవగాహన కార్యక్రమం




అగ్ని న్యూస్, మార్కాపురం ( ఏప్రిల్ 3): పట్టణం లోనీ స్థానిక సుందరయ్య కాలనీ వాసులకు ఎస్ఐ డాక్టర్ ఎం రాజ మోహన్ రావు సైబర్ నేరాలను నియంత్రించడం పోలీస్ చట్టాలు, నియమాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాలు నియంత్రించడంలో ముందస్తు చర్యల్లో భాగంగా సమాజంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన చట్టాలు నియమాలు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం మత్తు పదార్థాలు సేవించి గొడవలు చేయడం, సంఘ విద్రోహకర శక్తులతో, సైబర్ క్రైమ్ నేరాలలో పాల్గొనడం నేరం అని అన్నారు. వీటి యొక్క ప్రభావం ప్రజల జీవితాల పైన, సమాజం పైన, ఎటువంటి ప్రభావం చూపించగలదో అనే అంశాలను వివరిస్తూ, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.









Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)